# జాతీయ మానవహక్కుల కమిషన్

మానవహక్కులు అనే భావన ప్రపంచమంతటా ప్రాచుర్యం పొందింది. మానవులందరికీ కులం, మతం, ప్రాంతంతోపాటు స్త్రీ, పురుష భేదాలు లేకుండా కొన్ని మౌలిక హక్కులు ఉన్నాయి. ప్రతి వ్యక్తి పరిస్థితులతో సంబంధం లేకుండా మానవ సమాజంలో ఒక సభ్యుడిగా అనుభవించే కనీస హక్కులనే 'మానవహక్కులు' అంటారు.

ఫ్రెంచి విప్లవానికి బైబిల్‌గా పేరొందిన రూసో 'సోషల్ కాంట్రాక్ట్', థామస్‌పైన్ 'ది రైట్స్ ఆఫ్ మ్యాన్' గ్రంథాల్లో మానవ హక్కుల గురించి వివరించారు. రూసో అభిప్రాయం ప్రకారం మనిషి పుట్టుకతో స్వేచ్ఛాజీవి. జె.ఎస్. మిల్ 'ఆన్ లిబర్టీ' అనే గ్రంథంలో వ్యక్తి స్వేచ్ఛ, మానవహక్కుల ప్రాధాన్యతను వివరించారు.

### భారత రాజ్యాంగం – మానవ హక్కుల మూలాలు

- భారత రాజ్యాంగ నిర్మాతలు వ్యక్తి స్వేచ్ఛతో పాటు సర్వమానవ సౌభ్రాతృత్వం, శ్రేయస్సే లక్ష్యంగా మానవహక్కులకు విశేష ప్రాధాన్యాన్ని కల్పించారు.
- భారత రాజ్యాంగంలోని 3వ భాగంలో ఆర్టికల్ 12 – 35 మధ్య ఉన్న ప్రాథమిక హక్కులు, 4వ భాగంలో ఆర్టికల్ 36 – 51 మధ్య ఉన్న ఆదేశిక సూత్రాలు, 16వ భాగంలో ఆర్టికల్ 330 – 342 మధ్య ఉన్న ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల సంక్షేమం లాంటి వాటిలో మానవహక్కుల మూలాలు ఉన్నాయి.

### జాతీయ మానవహక్కుల కమిషన్ ఏర్పాటు

- 1993లో వియన్నాలో జరిగిన ప్రపంచ మానవహక్కుల సదస్సులో ఆయాదేశాలు తమ రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక విధానాలతో సంబంధం లేకుండా మానవహక్కులు, ప్రాథమిక హక్కులను పరిరక్షించి వాటి అమలుకు బాధ్యత వహించాలని తీర్మానం చేశాయి.

**జాతీయ మానవహక్కుల కమిషన్ ఛైర్మన్లు**

| ఛైర్మన్ | పదవీకాలం |
|---|---|
| 1. జస్టిస్ రంగనాథ్ మిశ్రా | 1993 – 96 |
| 2. జస్టిస్ ఎమ్.ఎన్. వెంకటాచలయ్య | 1996 – 99 |
| 3. జస్టిస్ జె.ఎస్. వర్మ | 1999 – 2002 |
| 4. జస్టిస్ ఎ.ఎస్. ఆనంద్ | 2003 – 2007 |
| 5. జస్టిస్ రాజేంద్రబాబు | 2007 – 2010 |
| 6. జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ | 2010 – 2015 |
| 7. జస్టిస్ హెచ్.ఎల్. దత్ | 2016 – ప్రస్తుతం |

- ఈ తీర్మానానికి అనుగుణంగా భారత రాష్ట్రపతి 1993, సెప్టెంబరు 27న మానవహక్కుల కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ ఆర్డినెన్స్‌ను జారీ చేశారు.
- ఈ ఆర్డినెన్స్ ప్రకారం 1993, అక్టోబరు 12న జాతీయ మానవహక్కుల కమిషన్ ఏర్పాటైంది. ఇది ఒక చట్టబద్ధమైన సంస్థ.

- ఈ కమిషన్‌ను మానవహక్కుల రక్షణ చట్టం – 1993 ప్రకారం పార్లమెంటు ఆమోదం ద్వారా కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇది 1993, సెప్టెంబరు 28 నుంచి అమల్లోకి వచ్చింది.

| మానవహక్కుల మూలాలు | |
|---|---|
| ఆంగ్లేయులు ప్రవేశపెట్టిన ఇంగ్లిష్ పిటిషన్స్ ఆఫ్ రైట్స్ | – 1627 |
| హెబియస్ కార్పస్ చట్టం | – 1674 |
| అమెరికా స్వాతంత్ర్యం ప్రకటన | – 1776 |
| ఫ్రెంచ్ డిక్లరేషన్స్ ఆఫ్ రైట్స్ మ్యాన్ అండ్ సిటిజన్ | – 1789 |
| యూఎన్ఓ మానవహక్కుల కమిషన్ | – 1946 |
| యూఎన్ఓ విశ్వమానవ హక్కుల ప్రకటన | – 1948, డిసెంబరు 10 |
| పారిస్ మానవహక్కుల సదస్సు | – 1966 |
| జెనీవా మానవ హక్కుల సదస్సు | – 1992 |

### నిర్మాణం

- జాతీయ మానవహక్కుల కమిషన్‌లో ఒక ఛైర్మన్, నలుగురు సభ్యులు ఉంటారు.
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన వ్యక్తిని కమిషన్‌కు ఛైర్మన్‌గా నియమిస్తారు.
- సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా పనిచేస్తున్న లేదా పనిచేసిన వ్యక్తిని ఒక సభ్యుడిగా, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్న లేదా పనిచేసిన వ్యక్తిని మరొక సభ్యుడిగా నియమిస్తారు.
- మానవహక్కుల విభాగంలో అనుభవజ్ఞులైన ఇద్దరు సభ్యులను రాష్ట్రపతి నియమిస్తారు.
- ఛైర్మన్, సభ్యుల పదవీకాలం 5 ఏళ్లు లేదా వారికి 70 ఏళ్ల వయసు వచ్చే వరకు ఉంటుంది.
- సుప్రీంకోర్టు విచారణ అనంతరం యూపీఎస్సీ సభ్యులను తొలగించే పద్ధతిలోనే జాతీయ మానవహక్కుల కమిషన్ ఛైర్మన్, సభ్యులను రాష్ట్రపతి తొలగిస్తారు.
- 2010లో జాతీయ మానవహక్కుల కమిషన్‌కు చేసిన సవరణలకు అనుగుణంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన వ్యక్తి అందుబాటులో లేకపోతే సుప్రీంకోర్టు సాధారణ న్యాయమూర్తిగా పనిచేసిన వ్యక్తిని ఛైర్మన్‌గా నియమించవచ్చు.

### ఎంపిక కమిటీ

- ప్రధానమంత్రి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కమిటీ జాతీయ మానవహక్కుల కమిషన్ ఛైర్మన్, సభ్యులను ఎంపిక చేసి రాష్ట్రపతికి సూచిస్తుంది. ఈ కమిటీలో కేంద్ర హోంమంత్రి, లోక్‌సభ స్పీకర్, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్షనేత, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్, రాజ్యసభలో ప్రధాన ప్రతిపక్షనేత సభ్యులుగా ఉంటారు.

### జాతీయ మానవ హక్కుల సంఘం – పదవీరీత్యా సభ్యులు

- జాతీయ మానవహక్కుల కమిషన్‌కు 2006లో చేసిన సవరణ ప్రకారం పదవీరీత్యా కిందివారు ఈ కమిషన్‌లో ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉంటారు.

  1) జాతీయ మహిళా కమిషన్ ఛైర్మన్

  2) జాతీయ మైనార్టీ కమిషన్ ఛైర్మన్

  3) జాతీయ షెడ్యూల్డు కులాల కమిషన్ ఛైర్మన్

  4) జాతీయ షెడ్యూల్డు తెగల కమిషన్ ఛైర్మన్

- జాతీయ మానవహక్కుల కమిషన్ ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది. ఈ కమిషన్‌కు అప్పగించిన అధికార విధులను

www.eenadupratibha.net

నిర్వర్తించడానికి ఒక సెక్రటరీ జనరల్ ఉంటారు. సెక్రటరీ జనరల్‌గా నియమితులయ్యే వ్యక్తి భారత ప్రభుత్వ కార్యదర్శి హోదా పొందుతారు.

### అధికారాలు, విధులు

- రాజ్యాంగంలో నిర్దేశించిన, అంతర్జాతీయ ఒడంబడికల్లో పొందుపరిచిన వివిధ మానవహక్కుల అమలుకు కృషిచేయడం.
- సమాజంలోని వివిధ వర్గాల్లో మానవహక్కుల అభివృద్ధి దిశగా జాగృతిని పెంచేందుకు కృషి చేయడం; సెమినార్లు, సభలను నిర్వహించడం.
- మానవహక్కుల పరిరక్షణకు కృషిచేసే ఎన్‌జీవోలను, పరిశోధనలను ప్రోత్సహించడం.
- మానవహక్కుల అమలుకు సంబంధించి ఏ వ్యక్తి లేదా అధికారి నుంచైనా వాంగ్మూలాన్ని సేకరించి హాజరుకావాలని ఆదేశించడం.
- ఖైదీలు, అరెస్టయిన వ్యక్తుల హక్కుల పరిరక్షణకు కృషిచేయడం.
- అర్ధ న్యాయాధికారాలు, సివిల్‌కోర్టుకు సమానంగా అధికారాలు కలిగి ఉండటం.
- మానవహక్కుల ఉల్లంఘన కేసుల విచారణ న్యాయస్థానాల పరిధిలో ఉన్నప్పుడు వాటి అనుమతితో సంబంధిత కేసుల్లో జోక్యం చేసుకోవడం. కేవలం ఫిర్యాదులపైనే ఆధారపడకుండా తనకుతానుగా సుమోటో కేసులను విచారించడం.
- మానవ హక్కుల కమిషన్ తన వార్షిక నివేదికను రాష్ట్రపతికి సమర్పించగా దాన్ని రాష్ట్రపతి పార్లమెంటుకు అందజేస్తారు.
- మానవ హక్కుల ఉల్లంఘన కారణంగా బాధలకు గురైన వ్యక్తికి లేదా వారి కుటుంబ సభ్యులకు నష్ట పరిహారాన్ని అందజేయాల్సిందిగా ప్రభుత్వానికి లేదా సంబంధిత సంస్థలకు సిఫార్సు చేయడం.
- సాయుధ దళాలు జరిపే వివిధ చర్యల వల్ల మానవహక్కుల ఉల్లంఘన జరిగినట్లు అభియోగాలు వచ్చినప్పుడు కేంద్రప్రభుత్వం నుంచి వివరణ కోరడం. తమ విచారణ నివేదిక ప్రతిని పిటిషన్‌దారులకు అందజేయడం.
- మానవహక్కులకు సంబంధించిన ఒడంబడికలు, అంతర్జాతీయ అధికార పత్రాలను అధ్యయనం చేసి వాటి అమలుకు అవసరమైన సిఫార్సులు చేయడం.
- మానవహక్కుల ఉల్లంఘన జరిగిన తేదీ నుంచి ఏడాదిలోపు గల కేసులను మాత్రమే కమిషన్ విచారిస్తుంది.
- మానవ హక్కుల కమిషన్ చేసిన సిఫార్సులపై తీసుకున్న చర్యలను తెలియజేస్తూ ప్రభుత్వం లేదా సంబంధిత సంస్థ 30 రోజుల్లోగా ఆ సమాచారాన్ని కమిషన్‌కు తెలియజేయాలి.
- సాయుధ దళాల అంశాలకు సంబంధించి మానవహక్కుల కమిషన్ చేసిన సిఫార్సులపై కేంద్రప్రభుత్వం మూడు నెలల్లోగా వివరణ ఇవ్వాలి.

### అంతర్జాతీయ కోవనెంట్లు

- కోవనెంట్ అంటే రెండు లేదా అంతకంటే ఎక్కువ సంఘాలు కలిసి ఒక లక్ష్యం కోసం పరస్పరం ఆమోదించుకున్న అంగీకార ఒప్పందం.

### యూఎన్ఓ ఆమోదించిన కీలకమైన కోవనెంట్లు

1) పౌర, రాజకీయ హక్కులపై అంతర్జాతీయ కోవనెంట్ – 1966

2) సాంస్కృతిక హక్కులపై అంతర్జాతీయ కోవనెంట్ – 1966

3) ఆప్షనల్ ప్రొటోకాల్ టు ద సివిల్ అండ్ పొలిటికల్ రైట్స్ కోవనెంట్ – 1976

- భారత ప్రభుత్వం ఈ కోవనెంట్లను 1979, ఏప్రిల్ 10 నుంచి అమలు చేస్తుంది.
- మానవహక్కుల చట్టంలోని సెక్షన్ 2(D) ప్రకారం భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల్లో పొందుపరిచిన వ్యక్తిగత స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వం, గౌరవం; అంతర్జాతీయ ఒప్పందాల్లో ఉండి న్యాయస్థానాలు అమలుచేసే హక్కులన్నీ మానవ హక్కులే.

www.eenadupratibha.net

*ఎన్‌కౌంటర్ మరణాలు – మానవ హక్కుల కమిషన్ మార్గదర్శకాలు*

జాతీయ మానవహక్కుల కమిషన్ 1997, మార్చి 29న ఎన్‌కౌంటర్ మరణాలకు సంబంధించిన మార్గదర్శకాలను జారీచేసింది.

*ముఖ్యాంశాలు:*

- ఎన్‌కౌంటర్ సమాచారాన్ని పోలీస్‌స్టేషన్ రిజిస్టర్‌లో నమోదుచేయాలి.
- ఎన్‌కౌంటర్ కేసును బట్టి మరణించిన వ్యక్తి వారసులకు నష్టపరిహారాన్ని చెల్లించాలి.
- ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులు సంబంధిత పోలీసు స్టేషన్‌కు చెందినవారైతే ఆ కేసు దర్యాప్తును సీబీసీఐడీ లాంటి ఇతర సంస్థలకు అప్పగించాలి.
- పోలీసు చర్యల వల్ల మరణించిన వారి కేసుల వివరాలతో కూడిన స్టేట్‌మెంట్‌ను ప్రతి ఆరు నెలలకొకసారి (జనవరి 15, జులై 15లోగా) డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) మానవహక్కుల కమిషన్‌కు తప్పనిసరిగా అందజేయాలి. ఈ స్టేట్‌మెంట్‌లో పోస్ట్‌మార్టమ్, ఎంక్వైరీ రిపోర్టులతో పాటు కింది వివరాలు ఉండాలి.

  a) ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం, తేదీ

  b) పోలీస్‌స్టేషన్ ఉన్న జిల్లా

  c) మరణానికి దారితీసిన పరిస్థితులు

  d) క్రిమినల్ కేసు

  e) దర్యాప్తు సంస్థ

  f) మెజిస్టీరియల్ లేదా పోలీసు విచారణ ఫలితాలు

## మాదిరి ప్రశ్నలు

**1.** మానవహక్కుల మూలాలు కలిగి, ఫ్రెంచి విప్లవానికి బైబిల్‌గా పేరొందిన 'సోషల్ కాంట్రాక్ట్' గ్రంథాన్ని ఎవరు రాశారు?

1) థామస్ పైన్ 2) రూసో 3) లాస్కి 4) బోడిన్

**2.** యూఎన్‌ఓ మానవహక్కుల కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1946 2) 1947 3) 1948 4) 1949

**3.** కింద పేర్కొన్న అంశాలకు సంబంధించి సరికానిది.

1) పారిస్ మానవహక్కుల సదస్సు – 1966

2) జెనీవా మానవహక్కుల సదస్సు – 1992

3) వియన్నా మానవహక్కుల సదస్సు – 1999

4) అమెరికా స్వాతంత్ర్య ప్రకటన – 1776

**4.** ఐక్యరాజ్య సమితి విశ్వమానవ హక్కుల ప్రకటనను ఎప్పుడు వెలువరించింది?

1) 1948, డిసెంబరు 10 2) 1947, డిసెంబరు 10

3) 1946, డిసెంబరు 10 4) 1945, డిసెంబరు 10

**5.** 1993లో జరిగిన ప్రపంచ మానవహక్కుల సదస్సులో తమ రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక విధానాలతో సంబంధం లేకుండా అన్ని దేశాలు మానవహక్కుల పరిరక్షణకు బాధ్యత వహించాలని ఎక్కడ తీర్మానించాయి?

1) పారిస్ 2) బెర్న్

3) వాషింగ్టన్ 4) వియన్నా

www.eenadupratibha.net

**6.** రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా జాతీయ మానవహక్కుల కమిషన్ భారతదేశంలో ఎప్పుడు ఏర్పాటైంది?

1) 1993, జనవరి 12
2) 1993, అక్టోబరు 12
3) 1994, ఆగస్టు 14
4) 1994, అక్టోబరు 12

**7.** జాతీయ మానవహక్కుల కమిషన్‌లో ఛైర్మన్ కాకుండా ఎంతమంది సభ్యులుంటారు?

1) 4
2) 5
3) 6
4) 8

**8.** జాతీయ మానవహక్కుల కమిషన్ ఛైర్మన్, సభ్యుల పదవీ కాలం ఎంత?

1) 5 ఏళ్లు లేదా 65 ఏళ్ల వయసు
2) 6 ఏళ్లు లేదా 65 ఏళ్ల వయసు
3) 5 ఏళ్లు లేదా 70 ఏళ్ల వయసు
4) 5 ఏళ్లు లేదా 75 ఏళ్ల వయసు

**9.** జాతీయ మానవహక్కుల కమిషన్ ఛైర్మన్, సభ్యులను ఎంపిక చేసే కమిటీకి నేతృత్వం వహించేది?

1) రాష్ట్రపతి
2) ఉపరాష్ట్రపతి
3) కేంద్ర హోంమంత్రి
4) ప్రధానమంత్రి

**10.** యూపీఎస్సీ సభ్యులను తొలగించే పద్ధతిలోనే జాతీయ మానవహక్కుల కమిషన్ ఛైర్మన్, సభ్యులను తొలగించే అధికారం ఎవరికి ఉంటుంది?

1) ప్రధానమంత్రి
2) రాష్ట్రపతి
3) అటార్నీ జనరల్
4) కాగ్

**11.** జాతీయ మానవహక్కుల కమిషన్‌కు ఛైర్మన్‌గా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని నియమించాలి. కానీ ఆయన స్థానంలో సుప్రీంకోర్టు సాధారణ న్యాయమూర్తిని కూడా నియమించవచ్చని ఎప్పుడు సవరణ చేశారు?

1) 2010
2) 2012
3) 2013
4) 2014

**12.** 2006 నుంచి జాతీయ మానవహక్కుల కమిషన్‌లో ఎక్స్ అఫిషియో సభ్యులుగా లేనివారు?

1) జాతీయ మహిళా కమిషన్ ఛైర్మన్
2) జాతీయ మైనార్టీ కమిషన్ ఛైర్మన్
3) జాతీయ బాలల కమిషన్ ఛైర్మన్
4) జాతీయ షెడ్యూల్డు కులాల కమిషన్ ఛైర్మన్

**13.** జాతీయ మానవహక్కుల కమిషన్ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

1) గుర్‌గావ్
2) న్యూదిల్లీ
3) అలహాబాద్
4) కోల్‌కతా

**14.** మానవ హక్కుల ఉల్లంఘన జరిగిన తేదీ నుంచి ఎంతకాలంలోపు గల కేసులను మాత్రమే జాతీయ మానవ హక్కుల కమిషన్ విచారిస్తుంది?

1) 3 నెలలు
2) 6 నెలలు
3) 12 నెలలు
4) 3 సంవత్సరాలు

**15.** మానవహక్కుల కమిషన్ చేసిన సిఫార్సులపై ప్రభుత్వం లేదా వివిధ సంస్థలు ఎన్ని రోజులు/నెలల్లోపు కమిషన్‌కు సమాచారాన్ని తెలియజేయాలి?

1) 15 రోజులు
2) 30 రోజులు
3) 6 నెలలు
4) 12 నెలలు

**16.** 1966లో పౌర, రాజకీయ హక్కులపై అంతర్జాతీయ కోవనెంట్‌ను ఆమోదించినవారు?

1) యూఎన్ఓ
2) ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్
3) రెడ్‌క్రాస్ సొసైటీ
4) ప్రపంచ బ్యాంక్

**17.** జాతీయ మానవహక్కుల కమిషన్‌కు మొదటి ఛైర్మన్‌గా వ్యవహరించినవారు?

1) జస్టిస్ రంగనాథ్ మిశ్రా
2) జస్టిస్ జె.ఎస్. వర్మ
3) జస్టిస్ కె.జి. బాలకృష్ణన్
4) జస్టిస్ పి.ఎన్. భగవతి

www.eenadupratibha.net

**18.** కిందివారిలో జాతీయ మానవహక్కుల కమిషన్‌కు ఛైర్మన్‌గా వ్యవహరించి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేయనివారు?

1) జస్టిస్ రాజేంద్రబాబు
2) జస్టిస్ ఎ.ఎస్. ఆనంద్
3) జస్టిస్ ఎమ్.ఎన్. వెంకటాచలయ్య
4) జస్టిస్ వై.వి. చంద్రచూడ్

**19.** ప్రస్తుత జాతీయ మానవహక్కుల కమిషన్‌కు ఛైర్మన్ ఎవరు?

1) జస్టిస్ కె.జి. బాలకృష్ణన్
2) జస్టిస్ హెచ్.ఎల్. దత్
3) జస్టిస్ జె.ఎస్. వర్మ
4) జస్టిస్ ఎ.ఎస్. ఆనంద్

**20.** జాతీయ మానవహక్కుల కమిషన్ ఎన్‌కౌంటర్ మరణాలకు సంబంధించి మార్గదర్శకాలను ఎప్పుడు వెలువరించింది?

1) 1997, మార్చి 27
2) 1998 మార్చి 29
3) 1999, మార్చి 29
4) 2000, మార్చి 29

**21.** జాతీయ మానవహక్కుల కమిషన్ ప్రస్తుతం ఏవిధంగా కొనసాగుతుంది?

1) రాజ్యాంగబద్ధమైన సంస్థ
2) చట్టబద్ధమైన సంస్థ
3) పాక్షిక రాజ్యాంగ సంస్థ
4) 1, 2

## సమాధానాలు

**1–2; 2–1; 3–3; 4–1; 5–4; 6–2; 7–1; 8–3; 9–4; 10–2; 11–1; 12–3; 13–2; 14–3; 15–2; 16–1; 17–1; 18–4; 19–2; 20–1; 21–2.**

రచయిత: ***బంగారు సత్యనారాయణ***

www.eenadupratibha.net